1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 75 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 18 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 75 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Wednesday 18 March 2026 PAGES : 8 PRICE : 3/-


## మళ్లీ పెట్టుబడుల జోరు పెంచుతాం..

# 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 17)

రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే ఏకైక లక్ష్యంగా పనిచేయాలని, ఒప్పందాలకే పరిమితం కాకుండా పెట్టుబడులు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చేలా కృషి చేయాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళగిరి సమీపంలోని చినకాకాని మయూరి టెక్ పార్క్‌లో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడీబీ) నూతన కార్యాలయాన్ని ఆయన ఇవాళ ప్రారంభించారు. ఈ సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించి, కార్యాలయాన్ని పరిశీలించారు.అనంతరం ఏపీఈడీబీ అధికారులతో సమావేశమైన లోకేశ్, ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు. "యువగళం పాదయాత్రలో యువతకు 20 లక్షల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాను. జీడీ నెల్లూరులో బజ్జీలు అమ్ముకునే మోహన అనే మహిళ నన్ను కలిసి, ప్రభుత్వ సాయం వద్దని, తన పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తే చాలని కోరారు. ప్రజల ఆకాంక్ష ఇదే. అందుకే ఉద్యోగాల కల్పనే మన సింగిల్ పాయింట్ ఎజెండా కావాలి" అని లోకేశ్ ఉద్ఘాటించారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు.గత టీడీపీ హయాంలో కేవలం 20 నెలల కాలంలోనే దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి తీసుకురాగలిగామని, గూగుల్, ఆర్సెలార్ మిట్టల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రాన్ని ఎంచుకున్నాయని లోకేశ్ గుర్తుచేశారు. ఆ స్ఫూర్తితో ఇప్పుడు మరింత వేగంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. "నూతన పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ఇప్పటికే కుదిరిన ఒప్పందాలను గ్రౌండింగ్ చేయడం మన ప్రధాన లక్ష్యం. గుర్తించిన 22 క్లస్టర్లలో అధికారులు నిపుణులుగా ఎదగాలి. ఏ ఒక్క ప్రాజెక్ట్ కూడా ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లకుండా చూడాలి" అని ఆయన ఆదేశించారు.రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని, ఈ నెల 23న రెండో స్టీల్ సిటీకి ▶మిగతా 2లో



## 'మాకు ఎవరి అవసరం లేదు': మిత్ర దేశాల షాక్ వేళ ట్రంప్ వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 17)

ఇరాన్‌తో యుద్ధం వేళ.. బలప్రయోగం ద్వారా హర్మూజ్ జలసంధిని తెరిపించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ స్పందిస్తూ.. తమకు ఎవరి అవసరం లేదన్నారు. హర్మూజ్‌లో నౌకల రవాణాను పునరుద్ధరించేందుకు తాము ఒంటరిగానే ప్రయత్నిస్తామని చెప్పారు."మాకు ఎవరి అవసరం లేదు. మాది ప్రపంచంలోనే అత్యంత బలమైన దేశం. అత్యంత శక్తిమంతమైన సైన్యం మాకుంది" అని అధ్యక్షుడు వ్యాఖ్యలు చేశారు. హర్మూజ్ జలసంధిపై మిత్ర దేశాలు కలిసి రాకపోవడంపై అసహనం వ్యక్తంచేశారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం తీవ్రమవుతుండటంతో చమురుపై ఆందోళనలు పెరుగుతున్నాయి. పర్షియన్ గల్ఫ్‌లో చమురు నౌకల రవాణాపై ఇరాన్ పట్టు సాధించడంతో ఇంధన భయాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో అక్కడికి యుద్ధ నౌకలను పంపాలంటూ ట్రంప్ ఇచ్చిన పిలుపును మిత్ర దేశాలతో పాటు చైనా తోసిపుచ్చాయి. నాటో కూటమి కూడా ముందుకురాలేదు. ఈ దేశాలు నౌకలను పంపినా, పంపకపోయినా అన్ని విషయాలను గుర్తుంచుకుంటామని ట్రంప్ బెదిరింపు ధోరణిలో మాట్లాడిన సంగతి తెలిసిందే. తన చైనా పర్యటననూ వాయిదా వేసుకుంటానని హెచ్చరించారు.

## ఏపీలో గ్యాస్ కొరత లేదు, ప్రజలు ఆందోళన చెందవద్దు: సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 17)



ఇరాన్ యుద్ధం నేపథ్యంలో, రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ నిల్వలు, సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గ్యాస్ కొరతపై ఊహాగానాలు వస్తుండడం పట్ల ఆయన అధికారులతో చర్చించారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 14 వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని, మరో 15 రోజులకు సరిపడా ▶మిగతా 2లో

## ఆస్తి పన్ను చెల్లించేవారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 17)




ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ ప్రాంత ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం ఒక మంచి ఊరటనిచ్చింది. పెండింగ్‌లో ఉన్న బకాయిల వల్ల పెరుగుతున్న వడ్డీ భారాన్ని తగ్గించేలా మున్సిపల్ శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఎవరైతే తమ ఆస్తి పన్ను బకాయిలను ఈ నెల 31వ తేదీ లోపు ఒకేసారి చెల్లిస్తారో, వారికి వడ్డీ మొత్తంలో 50 శాతం రాయితీని ప్రకటించింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ అధికారికంగా జీవో నెం.58ని విడుదల చేశారు. ▶మిగతా 2లో

## రాష్ట్రంలో 14 వేల టన్నుల ఎల్పీజీ నిల్వలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 17)

రాష్ట్రంలో ప్రస్తుతం 14వేల టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. మరికొన్ని టన్నుల గ్యాస్ త్వరలోనే అందుబాటులోకి వస్తుందన్నారు. రాష్ట్రంలో ఎల్పీజీ సరఫరాకు ఇబ్బందుల్లేవని, ఆస్పత్రులు, హాస్టళ్లు, ఆలయాలకు కొరత రాకుండా చూడాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. గ్యాస్ సరఫరా అంశంపై ముఖ్యమంత్రి ▶మిగతా 2లో

## తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా: నారా లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 17)

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా, తప్పు పునరావృతం అయినా కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. చిన్న సమస్య ఉన్నా వెంటనే గుర్తించి పరిష్కరించాలని, ఈ పవిత్ర బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తెరిగి నడుచుకోవాలని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని ఓ




పాఠశాలలో ఇటీవల మధ్యాహ్న భోజనంపై వివాదం తలెత్తిన నేపథ్యంలో ఆయన మంగళవారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు.మైలవరం దేవునిచెరువు తారకరామా నగర్ మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన మంత్రి లోకేశ్, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని స్వయంగా తిని నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. కొత్త కాంట్రాక్టర్ అందిస్తున్న భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగుందని విద్యార్థులు బదులిచ్చారు. వివాదం జరిగిన రోజు, అంతకుముందు భోజనం ఎలా ఉండేదని కూడా మంత్రి ఆరా తీశారు. భోజనంలో ఏమైనా సమస్యలుంటే ముందుగా తల్లిదండ్రులకు చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఇకపై భోజనం నాణ్యతపై 'లీప్' యాప్ ద్వారా తల్లిదండ్రుల అభిప్రాయాలు తెలుసుకుంటామని, ▶మిగతా 2లో

## గృహావసరాలకు ఓటీపీ ఆధారంగా గ్యాస్ సరఫరా

**బ్లాక్ మార్కెట్‌కు తరలించే ఏజెన్సీలపై కేసులు నమోదు**

**పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 17)

గృహావసరాలకు 'వన్ టైం పాస్‌వర్డ్' (ఓటీపీ) ఆధారంగానే వంట గ్యాస్ సరఫరా చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వంట గ్యాస్ సరఫరా పక్కదారి పట్టకుండా ఓటీపీ విధానాన్ని విధిగా అమలు చేయాలని సీఎం ఆదేశించారని అన్నారు.బుకింగ్ తర్వాత మొబైల్ ఫోన్లకి వచ్చే ఓటీపీ నంబర్లని గ్యాస్ సరఫరా చేసే వరకు డిలీట్ చేయొద్దని సూచించారు. గ్యాస్‌ను బ్లాక్ మార్కెట్‌కు తరలించే ఏజెన్సీలపై కేసులు నమోదు చేయాలని విజిలెన్స్ విభాగానికి ఆదేశాలు జారీ చేశామన్నారు. వాణిజ్య అవసరాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రభుత్వం తరఫున సహకారం అందించే విషయాన్ని పరిశీలిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో ఎల్పీజీ నిల్వలు, బుకింగ్, సరఫరా వంటి అంశాలపై సీఎం చంద్రబాబు మంగళవారం నిర్వహించిన సమీక్ష అనంతరం మంత్రి మనోహర్ సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. ▶మిగతా 2లో

## పుట్టా మహేశ్ డ్రగ్స్ వ్యవహారం.. చంద్రబాబుపై జగన్ ఫైర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 17)

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్ చరిత్రలోనే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ మొదటి ఎంపీ టీడీపీకి చెందిన పుట్టా మహేశ్ అని విమర్శించారు. ఇలాంటి



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే రాష్ట్రంలో డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోందని మండిపడ్డారు.

బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు పట్టుబడినప్పుడు కూడా ప్రభుత్వం మౌనంగా ఉండిపోయిందని జగన్ దుయ్యబట్టారు. కేవలం డ్రగ్స్ మాత్రమే కాకుండా, మహిళలపై జరుగుతున్న దాడుల విషయంలోనూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. కోనేటి ఆదిమూలం ▶మిగతా 2లో

## జగన్‌కు ధైర్యముంటే అభిశంసన తీర్మానానికి మద్దతివ్వాలి: షర్మిల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 17)

వైకాపా అధ్యక్షుడు జగన్‌కు ధైర్యముంటే సీఈసీ జ్ఞానేశ్వర్‌పై పెట్టే అభిశంసనకు మద్దతివ్వాలని



ఏపీసీసీ చీఫ్ షర్మిల సవాల్ విసిరారు. విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఆమె.. వైకాపా ఎంపీలు ఇండియా బ్లాక్ ఎంపీలతో కలిసి సంతకాలు పెట్టాలని, అభిశంసనకు మద్దతిస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. " రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇండియా కూటమి పెట్టే తీర్మానికి మద్దతు ప్రకటించాలి. మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలి. ఎన్నికల సంఘాన్ని ప్రధాని మోదీ తన చేతుల్లో పెట్టుకున్నారు. ఎన్నికల కమిషన్ రాజ్యాంగ విరుద్ధంగా పని చేస్తోంది" అని షర్మిల ఆరోపించారు.

## హౌసింగ్ లబ్దిదారులు త్వరగ గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలి

### జిల్లా హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి శ్రీనివాస ప్రసాద్





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 17)**

లబ్దిదారులకు తమ గృహ నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ పెరుగు శ్రీనివాస ప్రసాద్ వెల్లడించారు. ఉలవపాడు మండలంలోని వెస్ట్ సైడ్ యస్‌సి కాలనీ కొల్లూరుపాడు, ఈస్ట్ సైడ్ యస్ సి కాలనీ కొల్లూరుపాడు, నియర్ డిగ్రీ కాలేజీ లేఔట్‌లలో మంగళవారం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పెరుగు శ్రీనివాస ప్రసాద్ పరిశీలించి లబ్దిదారులతో ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. యస్‌టిలకు రూ.75,000, యస్‌సి, బిసిలకు రూ.50,000 అదనంగా వస్తుందని తెలిపారు. మరుగు దొడ్లు కూడా మంజూరయ్యాయన్నారు. మరుగు దొడ్లు త్వరగా కట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ షైక్ గౌస్ బాష, వర్క్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లతో ఎమ్మెల్యే ఇంటూరి భేటీ








**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 17)**

ప్రకాశం కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పన కుమారిలతో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం సాయంత్రం భేటి అయ్యారు. నియోజకవర్గంలో రెవెన్యూ సిబ్బంది తగినంతమంది లేరని, వీఆర్వో సహా పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎమ్మెల్యే వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఆ కారణంగా రెవిన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా భూములకు సంబంధించి అనేక ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. వీలైనంత త్వరగా రెవిన్యూ శాఖలో ఖాళీలు భర్తీచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. ఇంకా నియోజవర్గంలో పలు అభివృద్ధి పనుల గురించి వారితో చర్చించారు. కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ కూడా చర్చల్లో పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌కు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన మాజీ ఎంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 17)**

ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి కనిగిరి మండల వైసీపీ నాయకులు, ఏరువారిపల్లి మాజీ ఎంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి ఆయన కుమారుడు మనోజ్‌రెడ్డి వివాహ ఆహ్వాన పత్రికను మంగళవారం తాడేపల్లిలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అందజేశారు. వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి కుమార్తె మౌనిక, చేతన్ ల వివావ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మనోజ్‌రెడ్డి తో పాటు ప్రకాశం జిల్లా వైసీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ప్రకాశం జిల్లా మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## మళ్లీ పెట్టుబడుల జోరు పెంచుతాం.. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

శంకుస్థాపన చేస్తున్నామని లోకేశ్ వెల్లడించారు. అమరావతిలో పనులు వేగంగా సాగుతున్నాయని, ఏప్రిల్ చివరి నాటికి ఉండవల్లి నుంచి సీడ్ యాక్సిస్ రోడ్డు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 14 వేల టన్నుల ఎల్పీజీ నిల్వలు

చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు ఉన్నట్లు చెప్పారు. ఈ కేవైసీ, ఓటీపీల ద్వారా సిలిండర్ల డైవర్షన్ లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్ లభ్యత పెరిగేలా చూడాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఉత్పత్తి పెంపు, మెరుగైన పంపిణీ జరిగేలా చూడాలని సమీక్షకు హాజరైన సీఎస్ సాయిప్రసాద్, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ ప్రతినిధులకు సూచించారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించాలని.. కేజీ బేసిన్ గ్యాస్‌ను పైప్డ్ నెట్‌వర్క్ ద్వారా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. సీఎన్జీ, పీఎన్జీల వినియోగం గరిష్ఠంగా పెంచాలని పేర్కొన్నారు.

## పుట్టా మహేశ్ డ్రగ్స్ వ్యవహారం.. చంద్రబాబుపై జగన్ ఫైర్

వంటి వారు మహిళలపై లైంగిక దాడులకు పాల్పడినా, కూన రవికుమార్ వంటి వారు వేధింపులకు దిగినా చర్యలు లేవని, కేవలం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఫైర్ అయ్యారు. చంద్రబాబు మైండ్‌సెట్ వల్లే రాష్ట్రంలో ఇన్ని అరాచకాలు జరుగుతున్నాయని జగన్ దుయ్యబట్టారు. తప్పు చేసిన వాళ్లపై చంద్రబాబు చర్యలు తీసుకోలేదని... అందుకే దురాగతాలు పెరుగుతున్నాయని విమర్శించారు. "అమ్మాయిలకు ముద్దైనా పెట్టాలి, కడుపైనా చేయాలి" అని బాలకృష్ణ వ్యాఖ్యలు చేశారని, గతంలో చంద్రబాబు కూడా కొన్ని వ్యాఖ్యలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయ్యాయని, ఇక మిగిలింది కేవలం రెండేళ్లేనని, చివరి ఏడాది ఎన్నికలు జరుగుతాయని జగన్ అన్నారు. ఈ మధ్యలో తాను పాదయాత్ర కూడా చేపడతానని తెలిపారు. 'జగన్ 2.ఓ' లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని, వారి ద్వారానే ప్రజలకు మరింత చేరువవుతామని స్పష్టం చేశారు.

## గృహావసరాలకు ఓటీపీ ఆధారంగా గ్యాస్ సరఫరా

**సమస్యలుంటే 1967కు ఫిర్యాదు చేయొచ్చు :** 'గృహావసరాలకు నిరంతరంగా సరఫరా కొనసాగుతున్నందున అవసరానికి మించి బుకింగ్‌లు చేయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇకపై ఎల్‌పీజీ సరఫరా, బుకింగ్‌ల వివరాలు ప్రతి గంటకూ విడుదల చేస్తాం. పాఠశాలలు, ఆసుపత్రులు, వసతిగృహాల్లో వంట గ్యాస్‌కి ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. దేవాలయాల్లోనూ పరిస్థితిని సమీక్షిస్తున్నాం. ఎక్కడైనా సమస్యలుంటే 1967కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. దీపం లబ్ధిదారులకు సంబంధించిన ఈకేవైసీ ఇబ్బందుల పరిష్కారానికి స్వర్ణ కార్యాలయాల ఉద్యోగులను అప్రమత్తం చేశాం. ఫోన్ నంబర్లు, చిరునామా మారిన కారణంగా ఈకేవైసీ సమస్యలు తలెత్తాయి' అని మంత్రి మనోహర్ వివరించారు.

## తప్పు రిపీట్ అయితే కఠిన చర్యలు తీసుకుంటా: నారా లోకేశ్

మరోసారి ఇలాంటి తప్పులు జరగకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. భోజనం సిద్ధమయ్యాక ప్రతిరోజూ ఒక ఉపాధ్యాయుడు నాణ్యతను పరిశీలిస్తున్నారా అని సిబ్బందిని ప్రశ్నించారు.

అనంతరం అధికారులతో మాట్లాడిన మంత్రి, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని గట్టిగా హెచ్చరించారు. "మీపై పవిత్ర బాధ్యత ఉంది. విద్యార్థులకు సంబంధించి చిన్న సమస్య ఉన్నా తెలుసుకోవాలి, వెంటనే పరిష్కరించాలి. తప్పు పునరావృతం అయితే కఠిన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. భోజనం నాణ్యతపై ప్రతి వారం ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా తల్లిదండ్రుల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలోని రికార్డులు, విద్యాబోధన తీరును పరిశీలించారు. ప్రతి పాఠశాల తనకు ముఖ్యమేనని, అడ్మిషన్ల పెంపుతో పాటు విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవల మధ్యాహ్న భోజనంపై నిర్వహించిన సమీక్షలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి గుర్తుచేశారు. సమూల మార్పుల కోసం రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే సెంట్రలైజ్డ్ కిచెన్ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేస్తామన్నారు. వారంలో ఒకరోజు స్థానిక ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలోని పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని సూచించారు.

## ఏపీలో గ్యాస్ కొరత లేదు, ప్రజలు ఆందోళన చెందవద్దు: సీఎం చంద్రబాబు

గ్యాస్ అందుబాటులో ఉందని సీఎం వెల్లడించారు. అమరావతిలో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆసుపత్రులు, హాస్టళ్లు, ఆలయాలకు గ్యాస్ కొరత రాకుండా నిరంతరాయంగా సరఫరా చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. కేవైసీ, ఓటీపీల ద్వారా సిలిండర్ల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల వల్ల అంతర్జాతీయంగా గ్యాస్ సరఫరాపై ప్రభావం పడుతున్నప్పటికీ, రాష్ట్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఇండక్షన్ స్టవ్‌ల ఉత్పత్తి, పంపిణీని పెంచి వాటి లభ్యతను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదే సమయంలో, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను విస్తరించి, కేజీ బేసిన్ గ్యాస్‌ను పైప్‌లైన్ ద్వారా ఇళ్లకు సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో గృహ వినియోగానికి గ్యాస్ కొరత లేదని, సరఫరా సజావుగా సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు.

## ఆస్తి పన్ను చెల్లించేవారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్

అయితే, ఇప్పటికే వడ్డీ సహా పన్ను చెల్లించిన వారు తాము నష్టపోయామని ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం మరో వెసులుబాటు కూడా కల్పించింది. అటువంటి వారు పొందే రాయితీ మొత్తాన్ని తదుపరి ఆర్థిక సంవత్సరం పన్ను బిల్లులో సర్దుబాటు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపునకు సమయం దగ్గరపడుతుండటంతో, బకాయిల వసూళ్లను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఆర్థికంగా వెసులుబాటు కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

## హిందీలో సులువుగా ఎక్కువ మార్కులు తెచ్చుకోవచ్చు

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మార్చి 17)**



గిద్దలూరు పట్టణానికి చెందిన హిందీ ఉపాధ్యాయులు పాఠ్య పుస్తక రచయిత, స్టేట్ రిసోర్స్ పర్సన్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రకాశం జిల్లా అకాడమిక్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ పదవ తరగతి చదువుతూ హిందీ పరీక్ష వ్రాయనున్న విద్యార్థులకు కొన్ని మెలకువలను తెలియజేశారు. హిందీ పరీక్షలో దాదాపు ఎవరు ఫెయిల్ కారని విద్యార్థులందరూ పాస్ అయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసిందని తెలిపారు. 50 మార్కులకు మల్టిపుల్ ఛాయిస్, ఒక వాక్యంలో సమాధానం వ్రాసే ప్రశ్నలు ఉంటాయని యావరేజ్ విద్యార్థు లు ప్రణాళిక బద్ధంగా కొంత అవగాహనతో నేర్చుకున్నట్లయితే ఎక్కువ మార్కులు సాధిస్తారని తెలిపారు. మొదటి విభాగంలో గద్య, పద్య, ఉపవాచకం, అపఠిత గద్య, పద్యాలతో పాటు రచయిత పరిచయాలు విష్ణు ప్రభాకర్, కాకా కాలేల్కర్, శ్రీ ప్రకాష్‌ల గురించి, కవి పరిచయాలు బిహారీ, రహీమ్ ల గురించి ఇస్తారని, విద్యార్థులు వీటిని చదివి సమాధానాలు సులువుగా వ్రాయగలరన్నారు. మిగతా 50 మార్కులకు చిన్న ప్రశ్నలు, నిబంధాత్మక ప్రశ్నలు, ఉత్తరం ఉంటాయని తెలిపారు. చిన్న ప్రశ్నల విషయంలో నీతి దోహే లోని నాలుగు పద్యాల నుంచి ఒక పద్యం తప్పనిసరిగా వస్తుందని , ఈద్ గాహ్, అంత రాష్ట్రీయ స్తర్ పర్ హిందీ గద్యపాఠాల నుంచి ఒక ప్రశ్న, ధర్తి కే సవాల్ అంతరిక్ష కే జవాబు, జల్ కి జీవన్, దక్షిణ గంగా గోదావరి గద్య పఠాలనుంచి ఒక ప్రశ్న, దో కలాకార్ నుంచి ఒక ప్రశ్న తప్పక వస్తుందన్నారు. నిబంధాత్మక ప్రశ్నల విషయంలో భరస్తే బాదల్, కన్ కన్ కా అధికారి పాఠ్య సారాంశాల నుంచి ఒకటి, ఈద్ గాహ్, లోకగీత్ గద్య పాఠ్య సారాంశాల నుంచి ఒకటి, ఉత్తరాల విషయంలో ఛుట్టి పత్ర్, మిత్ర కో పత్ర్, పుస్తక విక్రేత నేర్చుకుంటే సరిపోతుందని, నిబంధ్ విషయంలో ప్రియ త్యోహార్, దూరదర్శన్, పర్యావరణ్ ప్రదూషన్, పుస్తకాలయ్ నేర్చుకోవాలని తెలిపారు. 15 మార్కులకు బిట్స్ కొంత అవగాహనతో సులువుగా మల్టిపుల్ ఛాయిస్‌లో నుంచి గుర్తించవచ్చని తెలిపారు. నిబంధాత్మక ప్రశ్నలు రాసేటపుడు సబ్ హెడ్డింగ్‌లు పెట్టి రాసినట్లయితే ఫుల్ మార్కులు వస్తాయని తెలిపారు. ప్రకాశం జిల్లాలోని విద్యార్థులు హిందీ పరీక్ష బాగా వ్రాయాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.

## కార్పొరేటర్లకు తేనేటి విందు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)**





ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని 26వ డివిజన్లో సివిఎన్ రీడింగ్ నుండి సెషన్స్ కూడలి ఉత్తరం వైపున రూ.25 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు విస్తరణను ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తిప్పరపల్లి రవితేజ, కాంట్రాక్టర్ పాలపర్తి లక్ష్మీనారాయణ, బండారు మదన్, తాత ప్రసాద్, పేర్ల రమేష్, పులివర్తి అజయ్, తదితర డివిజన్ నాయకులు పాల్గొన్నారు. సాయంత్రం నగరంలోని 24వ డివిజన్





బండ్లమిట్ట సెంటర్ నందు రూ.7.50 లక్షలతో నిర్మించిన నంది విగ్రహాన్ని ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు, డివిజన్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఒంగోలు నగరంలోని మునిసిపల్ మేయర్, కార్పొరేటర్‌ల పదవీకాలం మంగళవారంతో ముగియడంతో కార్పొరేటర్లకు మున్సిపల్ కార్యాలయంలో తేనేటి విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
18.03.26 బుధవారం


# దివ్యాంగ శక్తికి నేడు మంగళగిరిలో సీఎం చంద్రబాబు శ్రీకారం

## దివ్యాంగుల ఆత్మగౌరవం కోసం దివ్యాంగ శక్తి
## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం
## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి



**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మార్చి 17)**

దివ్యాంగుల సంక్షేమం, వారి స్వావలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం మంగళగిరిలో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 11.16 లక్షల మంది దివ్యాంగులు నేరుగా లబ్ధి పొందనుండగా, సహాయకులతో కలిపి మొత్తం 12.76 లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఈ పథకం వర్తిస్తుందని, ఇప్పటివరకు ఉన్న పరిమితులను విస్తరించి 4 నుంచి 21 రకాల వైకల్య వర్గాలకు ఈ సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. దివ్యాంగులతో పాటు ప్రయాణించే సహాయకులకు 50 శాతం టికెట్ రాయితీ కల్పించడం ద్వారా వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేశామని తెలిపారు. ఈ పథకం అమలుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం సుమారు రూ.207 కోట్లు ఆర్టీసీకి చెల్లించనున్నదని వివరించారు. ఉగాది పండుగ సందర్భంగా దివ్యాంగులకు ఈ పథకం ప్రత్యేక కానుకగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, తదితరులు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, అనంతరం వారితో భోజనం చేసే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కూడా ఇదే రోజు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించబడతాయని చెప్పారు. పర్చూరు నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు పర్చూరు బస్టాండ్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే మహిళల కోసం అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం విజయవంతంగా కొనసాగుతుందని, ఇప్పటివరకు 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు నమోదై రూ.1826 కోట్ల వ్యయం జరిగినట్లు తెలిపారు. అదే విధంగా 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా దివ్యాంగుల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గతేడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని కేవలం రెండు నెలల్లోనే అమలు చేయడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.6 వేల వరకు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. మహిళా, శిశు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమానికి 2026-27 బడ్జెట్‌లో రూ.4,582 కోట్లు కేటాయించడం ద్వారా ప్రభుత్వం వారి సంక్షేమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో స్పష్టమవుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా 'దివ్యాంగ శక్తి' పథకం కీలకంగా మారుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# ముస్లిం మైనారిటీల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

- రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా
- బడ్జెట్‌లో ముస్లింల సంక్షేమానికి రూ. 6,090 కోట్లు కేటాయించాం
- ఇమామ్‌లు, మౌజామ్‌లకు గౌరవ వేతనాల
- పెండింగ్ బకాయిలు రూ.45 కోట్లు విడుదల
- మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- రంజాన్ మాసం సందర్భంగా
- సింగరాయకొండలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి డా స్వామి



**(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 17)**

ముస్లిం మైనారిటీల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం సింగరాయకొండలో ఇఫ్తార్ విందులో మంత్రి డా.స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి మంత్రి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మంత్రి స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ముస్లిం మైనారిటీల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఈ ఏడాది బడ్జెట్లో ముస్లింల సంక్షేమానికి రూ. 6,090 కోట్లు కేటాయించాం. ఇమామ్‌లు, మౌజామ్‌లకు గౌరవ వేతనాలు పెండింగ్ బకాయిలు రూ.45 కోట్లు నేడు విడుదల చేశాం. ఉర్దూ ఘర్, షాదీఖానాల నిర్మాణాలకు రూ. 2.85 కోట్లు మంజూరు చేశాం. అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. వక్ఫ్ బోర్డు ఆస్తుల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాం. హజ్ యాత్రకు వెళ్ళే పేద ముస్లింలకు ఆర్థిక సాయం అందిస్తున్నాం. ముస్లిం మైనార్టీలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని విధాల అండగా ఉన్నారని మంత్రి డోలాస్వామి అన్నారు. (తరువాయి 4లో...)

# పదవ తరగతి విద్యార్థుల పరీక్షలకు రవాణా అవస్థలు



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 17)**

తర్లుపాడు మండల కేంద్రంలోని హైస్కూల్‌లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు ప్రస్తుతం తుమ్మలచెరువు హైస్కూల్‌లో పబ్లిక్ పరీక్షలు రాస్తున్నారు. అయితే వారికి సరైన బస్ సదుపాయం లేకపోవడంతో ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరీక్షల వంటి కీలక సమయంలో విద్యార్థులు రవాణా సమస్యలతో ఇబ్బంది పడటం చాలా ఆందోళనకర విషయం. సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవడంలో కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని తల్లిదండ్రులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఉన్నటువంటి తాడివారిపల్లి, నాగెండ్ల ముడుపు చెన్నారెడ్డిపల్లి మరియు తర్లుపాడు పాఠశాలలలో చదివినటువంటి సుమారు 100కు పైగా విద్యార్థిని విద్యార్థులు బస్సు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతూ పరీక్ష సమయానికి చేరుకోవడంలో కూడా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొంతమంది విద్యార్థులు అయితే ఉదయాన్నే కాలిబాట తో తుమ్మల చెరువు పరీక్ష కేంద్రానికి విద్యార్థులు చేరుకుంటున్నారు. ప్రభుత్వాలు విద్యార్థుల చదువులకు ఉన్నతమైన బాటలు వేస్తాం వారికి కావలసిన అవసరాలను తీరుస్తాం అని ఉత్తుత్తి మాటలు చెప్పడమే తప్ప విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం సహాయంతో బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థుల ఉన్నత చదువులకు బాటలు వెయ్యాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. జిల్లా అధికారులు, విద్యాశాఖ, ఆర్టీసీ అధికారులు వెంటనే స్పందించి రేపటి నుంచే ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయాలని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

# వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా 'చుండూరి'

## అధికారంలోకి వచ్చిన వెంటనే బూచేపల్లికి మంత్రి పదవి హామీ ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి, వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్‌రెడ్డి
## ఒంగోలు నుండి వచ్చిన కార్యకర్తలు, నాయకులతో చుండూరి రవిబాబు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 17)**

ఒంగోలు నియోజక వర్గంలో ప్రతి కార్యకర్తకు తోడుగా ఉంటూ, అవసరాలలో అండగా ఉంటూ, ప్రజలందరినీ కలుపుకొని గత ఒకటిన్నర సంవత్సరంగా ఒంగోలు నియోజకవర్గంలో పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వైసిపి ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్త చుండూరి రవిబాబుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా తన సంపూర్ణ మద్దతు ఉంటుందని వైయస్ జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఒంగోలు నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఒకటిన్నర సంవత్సరం కాలంగా ఒంగోలు నియోజకవర్గంలో చుండూరి రవిబాబు నియోజకవర్గంలోని కార్యకర్తలను



# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో సాగదీత ధోరణి సరికాదు

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మార్చి 17)**

రెవెన్యూ సమస్యల పరిష్కారంలో సాగదీత ధోరణి సరికాదని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. ఆర్డీవోలు, తహసీల్దార్లు, సర్వేయర్లతో మంగళవారం ప్రకాశం భవనంలో నిర్వహించిన రెవెన్యూ కాన్ఫరెన్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరిస్తూ వివిధ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయి సిబ్బంది కూడా దిశగా చర్యలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 22(ఏ) కేసులపై మరింత దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మ్యుటేషన్ (తరువాయి 4లో...)

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

## పగలు ఇంటి తాళాలు పగులగొట్టి చోరీలు
## రూ.10 లక్షల ఆస్తి స్వాధీనం

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, మార్చి 17)**

పుల్లలచెరువు మండలం కమ్మ వారిపల్లిలో జరిగిన ఇంటి దొంగతనం కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించి అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం పోలీసులు (తరువాయి 4లో...)



## అక్రమంగా నిల్వ ఉంచిన సిలిండర్‌లు పట్టివేత 6ఏ కేసు నమోదు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)
ఒంగోలు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కొల్లి శ్రీనివాసరావుకి రాబడిన సమాచారం మేరకు మంగళవారం ఒంగోలు విజిలెన్స్ ఁ ఎన్‌ఫోర్స్మెంట్ సీఐ రవిబాబు, డీసీటీవో రామారావు, ఈడీటీ భూపతి, సిబ్బంది పామూరు గ్రామం, మండలంలోని పేట స్ట్రీట్ నందు షేక్ చిన్న ఖాజా రహంతుల్లా అను వ్యక్తి తన ఇంటి వెనుక డోమెస్టిక్, కమర్షియల్ సిలిండర్స్‌ను అక్రమంగా నిల్వవుంచి సిలిండర్లను ఎటువంటి లైసెన్స్, అనుమతులు లేకుండా ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించినారు. అంతట భౌతికంగా వున్న ఇండెన్ డోమెస్టిక్ ఫుల్ సిలిండర్లు 21, ఇండెన్ డోమెస్టిక్ ఖాళీ సిలిండర్లు 2, భరత్ డోమెస్టిక్ ఖాళీ సిలిండర్లు 14, ఇండెన్ కమర్షియల్ ఖాళీ సిలిండర్ 1లను సీజ్ చేసి ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ, పామూరు వారికి అప్పగించి, షేక్ చిన్న ఖాజా రహంతుల్లా పై తగు చర్య నిమత్తం కొరకు 6(ఏ) కేసును మార్కాపురం జాయింట్ కలెక్టర్ కోర్టు నందు కేసు ఫైల్ చేయడమైనది.

## రైతన్నల దగ్గరికి అధికారులు

### రైతన్న మీ కోసం కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు



(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 17)
మండలంలోని రామసముద్రం గ్రామంలో రైతన్న మీకోసం, రైతుల వద్దకే అధికారులు,ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేసి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ 3వ విడత పంపిణీ గురుంచి రైతులకు వివరించిన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధ్యక్షులు మేకల వల రాజు మరియు సొసైటీ అధ్యక్షులు అల్లురెడ్డి, రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు వ్యవసాయనికి టెక్నాలజీ జోడించి వ్యవసాయ పరిజ్ఞానం, అదునాతన పద్ధతులు మెరుగుపర్చు కోవాలి అని, దాని కోసం ప్రతి రైతు ఏపిఏఐఎంఎస్ 2.0 అనే ప్లే స్టోర్‌లో యాప్ డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించాగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పశుసంవర్ధక శాఖ, మార్కెటింగ్‌శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఇంకా 5 రోజులు జరుగుతుంది అని ప్రతి ఒక్క రైతు రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చెయ్యగలరు అని తెలిపారు.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. మంగళవారం యర్రగొండపాలెం సర్కిల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు కేసు వివరాలు వెల్లడించారు. ఫిర్యాదుదారు మేడికొండ వెంకటేశ్వర్లు మార్చి 13న ఉదయం తన ఇంటికి తాళం వేసి పనిమీద ఊరికి వెళ్ళాడు. అదే రోజు మధ్యాహ్నం తిరిగి వచ్చి చూసే సరికి ఇంటి తాళాలు పగులగొట్టబడి ఉండటం గమనించారు. ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు అపహరించి పరారయ్యారు. దీని పై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పుల్లలచెరువు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు డీఎస్పీ యు నాగరాజు పర్యవేక్షణలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలు, గూఢచారి సమాచారంతో నిందితుల కదలికలను గుర్తించారు. ఈ క్రమంలో



మార్చి 17 సాయంత్రం యర్రగొండపాలెం, మాచర్ల రోడ్డులోని మల్లపాలెం క్రాస్ రోడ్ వద్ద ఇద్దరు నిందితులు కోడావత్ రాజు, వడితే సాయి కిరణ్‌లను అదుపులోకి తీసుకున్నారు. వీరు తెలంగాణ రాష్ట్రానికి చెందినవారని పోలీసులు తెలిపారు.

నిందితుల వద్ద నుంచి ఒక హోండా సిటీ కారు, రెండు ఇనుప రాడ్లు, సుమారు 8.25 సవర్ల బంగారు ఆభరణాలు,600 గ్రాములకు పైగా వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనం చేసిన ఆస్తి విలువ సుమారు రూ.10 లక్షలుగా అంచనా వేశారు. పోలీసుల విచారణలో నిందితుల పై గతంలో 20కి పైగా చోరీ కేసులు నమోదై ఉన్నట్లు బయటపడిందన్నారు. ఈ ముఠా పగలు సమయంలో ఇంటి యజమానులు లేని సమయాన్ని గమనించి తాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన డీఎస్పీ నాగరాజు, సీఐ అజయ్ కుమార్, ఎస్ఐ సాంబశివరావు, వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేసంలో యర్రగొండపాలెం సిఐ కె అజయ్‌కుమార్, పుల్లలచెరువు ఎస్ఐ బి సాంబశివరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా 'చుండూరి'



కలుపుకొని నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తున్నారన్నారు. అవసరమైన సమయంలో కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారన్నారు. నియోజకవర్గంలో చుండూరు రవిబాబు పట్ల ప్రజలలో నమ్మకం పెరిగిందన్నారు. అందుకే చుండూరు రవిబాబుకి ఎమ్మెల్యే అభ్యర్థిగా తన సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. అలాగే దర్శి ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మంత్రి పదవి ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముందుగా జగన్మోహన్‌రెడ్డి వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఒంగోలు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు జగన్‌కు పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఒంగోలు నియోజక వర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో సాగదీత ధోరణి సరికాదు



అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి అవసరమైన ఈ-కేవైసీ ప్రక్రియను లోపాలు లేకుండా చేయాలన్నారు. కేవలం కిందిస్థాయి సిబ్బందికే అప్పగించకుండా తహసిల్దార్లు కూడా రెగ్యులరుగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ ఆదేశించారు. దీనికి ముందుగా సిసిఎల్ఏ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువైన నాలుగు వారాల్లోగా 22(ఏ) కేసులను పరిష్కరిస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ బి ఓబులేసు, కందుకూరు సబ్ కలెక్టర్ డి హిమవంశీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత





## మార్కాపురం జిల్లా ఇంచార్జి ఆర్టీవో సిహెచ్ రాంబాబును కలిసిన శాసనాల

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 17)
మార్కాపురం జిల్లా ఇంచార్జి రవాణా శాఖ అధికారి (ఆర్టీవో) గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ రాంబాబుని మంగళవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి అభినందనలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం, ప్యాసింజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌కెజి నరసింహం, తదితరులు పాల్గొన్నారు.



# కొత్తలూరులో "రైతన్న మీకోసం" కార్యక్రమండి

## రైతులతో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ముఖాముఖి



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 17)
శావల్యాపురం మండలం కొత్తలూరు గ్రామంలో నిర్వహించిన "రైతన్న మీకోసం" కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న "అన్నదాత సుఖీభవ" పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మూడు విడతల్లో ఒక్కో రైతుకు రూ.20,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ వారిని ఆదుకుంటుందని జీవీ ఆంజనేయులు తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష వైసీపీపై జీవీ ఆంజనేయులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వైసీపీ పాలనలో పశుసంవర్థక రంగం పూర్తిగా



నిర్లక్ష్యానికి గురైందని, రోగనిర్ధారణ, రోగ నివారణ లేకపోవడం వల్ల పశుసంపద దెబ్బతిన్నదని ఆరోపించారు.
రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. రైతు అభివృద్ధిని ఓర్చుకోలేని వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజకీయాలకు పనికిరారని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో వైసీపీలో వణుకు మొదలైందని పేర్కొన్నారు. ఏదో ఒక అంశాన్ని ఎత్తిచూపి



విమర్శలు చేస్తూ రాజకీయ లాభం పొందాలని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలుగుజాతికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములు గౌరవార్థం అమరావతిలో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాంటి కార్యక్రమంపై కూడా వైసీపీ విమర్శలు చేయడం వారి రాజకీయ దృక్పథానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. అలాగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల రుణాలు సరైన విధంగా అందించలేదని



విమర్శించారు. రైతులకు, బలహీన వర్గాలకు న్యాయం జరగలేదని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పంట కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం ఎన్. చంద్రబాబు నాయుడు అన్ని విధాలుగా సహకరిస్తున్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. హార్టికల్చర్ పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతుల ఆర్థిక స్థితి బలపడుతుందని, ప్రతి రైతుకు ఎకరాకు లక్ష రూపాయల వరకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న "సూపర్ సిక్స్" పథకాలు ఇప్పటికే సూపర్ హిట్ అయ్యాయని జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. కలుద్దాం గ్రామంలోని మొక్కజొన్న పంటను పరిశీలించారు రైతు పెట్టుబడులు దిగుబడిపై ఆరా తీశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అందించే వివిధ పథకాల ఆర్థిక సాయంతో గృహ నిర్మాణం పూర్తి చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 17)

ప్రభుత్వం ద్వారా వచ్చే వివిధ రకాల పథకాల ఆర్థిక సహాయం తో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ విసి హల్ నుండి జిల్లా పంచాయతీ అధికారి యల్ ప్రభాకరావు, గృహ నిర్మాణ సంస్థ పి డి వెంకటేశ్వరరావులతో కలసి జిల్లాలో జరుగుతున్న గృహ నిర్మాణం, ఆస్తి, ఇంటి పన్ను వసూలు, యూనిఫైడ్ సర్వే, వంటి అంశాల పై యంపిడిఓలు, గృహ నిర్మాణ సంస్థ ఈఈలు, డిఈలు, ఏఈలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే వివిధ రకాల పథకాల ఆర్థిక సహాయంతో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని గృహ లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ చూచించారు. ఇండ్లు లేని వారికి ప్రభుత్వం మంజూరు చేసిన గృహ లబ్ధిదారులు వెంటనే గృహ నిర్మాణాలు పూర్తి చేసుకొని విదంగా గృహ నిర్మాణ సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇంటి స్థలంతో పాటుగా ఇంటి పట్టా మంజూరు చేసిందని లబ్ధిదారులు ప్రభుత్వం అందజేసే పైకంతో పాటుగా ప్రభుత్వము అందించే వివిధ రకాల పథకాల అర్థక సహాయం ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గృహ నిర్మాణం తో పాటుగా మరుగుదొడ్లు నిర్మాణం కోసం రూ.30 వేలు మరియు డ్వాక్రా సంఘం ద్వారా ఆర్థిక సహాయం వస్తుందని దాని సహాయంతో ఇంటి నిర్మాణం పూర్తిచేసుకోవాల న్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు, సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గృహ నిర్మాణం పై మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా లో జరుగుతున్న యూనిఫైడ్ సర్వ పెండింగ్ లేకుండా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆస్తి, ఇంటి పన్ను వసూలలో ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టి కి తీసుకు రావాలని యంపిడిఓలను ఆదేశించారు. ఆస్తి, ఇంటి పన్నులు వసూలు పై ప్రతి రోజు రిపోర్టు పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు మండలాల నుండి యంపిడిఓలు, గృహ నిర్మాణ సంస్థ ఈఈలు, డిఈలు, ఏఈలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తి పన్ను వడ్డీ పై 50 శాతం రాయితీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 17)

పురపాలక సంఘం పరిధిలోని ఆస్తి పన్ను వడ్డీపై 50 శాతం రాయితీ కల్పించినట్లు మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బకాయిదారులను ప్రోత్సహించేందుకు వడ్డీలో 50 శాతం రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ నెలాఖరు (మార్చి 31) లోపు తమ పన్ను బకాయిలను ఒకేసారి చెల్లించే వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందన్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపు కావడంతో పన్ను వసూళ్లను పెంచుకోవడంతో పాటు, సామాన్యులకు వడ్డీ భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. సెలవు దినాలలో కూడా ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. కావున గృహ యజమానులు వడ్డీ రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంటిపన్నులు, కుళాయి పన్నులు చెల్లించి కనిగిరి పురపాలక సంఘంనకు అభివృద్ధికి దోహదపడాలని కమీషనర్ కోరారు.

## జీతాలు ఇవ్వడం లేదని రిమ్స్ హాస్పటల్లో శానిటేషన్ వర్కర్స్ నిరసన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)

గత రెండు నెలల నుండి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (రిమ్స్)లో శానిటేషన్ డిపార్ట్మెంట్ పనిచేస్తున్న వర్కర్స్ కి జీతాలు ఇవ్వలేదని మంగళవారం ఉదయం డ్యూటీ లోకి వెళ్లకుండా రిమ్స్ హాస్పటల్ వద్ద నిరసన చేపట్టారు. వెంటనే తమ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసన చేస్తున్న వర్కర్స్ దగ్గరికి ప్రభుత్వ జనరల్ హాస్పటల్ సూపరింటెండెంట్ మాణిక్యరావు వచ్చి వర్కర్స్ తో మాట్లాడి ముందు ఒక నెల జీతం ముందు వేస్తారు అని, ఒక వారంలో రెండో నెల జీతం కూడా వేసే విధంగా బాధ్యత తీసుకుంటానని హామీ ఇవ్వడంతో నిరసన ఆపేసి శానిటేషన్ వర్కర్స్ విధుల్లోకి వెళ్లారు. ఇంకేమైనా డిమాండ్స్ ఉంటే లెటర్ ద్వారా తమకు రాసి ఇవ్వాలని సూపరింటెండెంట్ వర్కర్స్‌కి తెలిపారు. జీతం వెయ్యకపోతే మరల ఆందోళన చేపడుతామని వర్కర్స్ తెలిపారు.

## వినుకొండ నియోజకవర్గ జర్నలిస్ట్ ఫెడరేషన్ నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షులుగా కేసానిపల్లి సుబ్బారావు, కార్యదర్శిగా వంగపల్లి బ్రహ్మం

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 17)

విలేకరుల సమస్యలు పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు జర్నలిస్టులు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ఏపీయూడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి ఎన్ ప్రసాద్ అన్నారు. వినుకొండ నియోజకవర్గం ఏపీయూడబ్ల్యూజేఎఫ్ సెగ్మెంట్ సమావేశం మంగళవారం స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్ లో నిర్వహించగా ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఏపీయూడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉండి వారి హక్కుల సాధనకు ముందుకు సాగాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, పెన్షన్ లాంటి సంక్షేమ సదుపాయాలు కల్పించాలని సంఘం ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం పట్ల ఏపీయూడబ్ల్యూజేఎఫ్ అండగా నిలుస్తుందని వివరించారు. జిల్లా కమిటీ నాయకులు బాబు, బుజ్జి బాబు, తెప్పల శ్రీనివాసరావు, నరసయ్య జర్నలిస్టులు నూతన కమిటీ సభ్యులను అభినందించారు.

నూతన కార్యవర్గ ఎన్నిక..

ఏపీడబ్ల్యూజేఎఫ్ వినుకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా కేసానిపల్లి సుబ్బారావు, కార్యదర్శిగా వంగపల్లి బ్రహ్మం, ఉపాధ్యక్షుడిగా మేడపు వెంకట్రావు, కోశాధికారిగా గడ్డం ఆంజనేయులు, గౌరవాధ్యక్షులుగా పెద్దిశెట్టి దుర్గాప్రసాద్, కమిటీ సభ్యులుగా జాన్ బాబు, హరి ఫిరోజ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులు తెలిపారు.






## శావల్యాపురం పాఠశాలలో చీఫ్ విప్ జీవీ ఆకస్మిక తనిఖీ

### విద్యార్థులతో కలిసి భోజనం

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 17)

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మంగళవారం శావల్యాపురం గ్రామంలోని జడ్పీహెచ్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి, విద్యా వాతావరణంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. భోజనం నాణ్యతపై వివరాలు తెలుసుకుని, విద్యార్థుల మధ్య కూర్చుని స్వయంగా భోజనం చేసి రుచి, నాణ్యతను పరీక్షించడం విశేషంగా నిలిచింది. అనంతరం పాఠశాల స్టోర్‌రూమ్‌ను సందర్శించి బియ్యం, నిత్యావసర సరుకుల నిల్వలను తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రతను పరిశీలిస్తూ, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఇక జీవీ ఆంజనేయులుకి విద్యారంగంపై ప్రత్యేక ఆసక్తి ఉన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా విద్యార్థులతో స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ, బాగా చదువుకుని మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. వారి లక్ష్యాలు, అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులు, ఉపాధ్యాయులకు ఆదేశించారు. పిలవని అతిధుల తమ పాఠశాలకు వచ్చి తమకు భోజనం వడ్డించడమే కాక, తమతో కలిసి భోజనం చేసి తమ బాగోగులు గురించి మాట్లాడిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.









## మాచవరం హైస్కూల్‌లో ఎమ్మెల్యే ఇంటూరి ఆకస్మిక తనిఖీ

### వసతుల పరిశీలన

### మెనూ సక్రమంగా పాటించాలని ఉపాధ్యాయులకు సూచన

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 17)







కందుకూరు మండలం మాచవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, సౌకర్యాలు నిశితంగా పరిశీలించారు. మినరల్ వాటర్ ప్లాంట్ సామర్థ్యం, మెనూ అమలు, బియ్యం ఇతర స్టాక్ వివరాలను గమనించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడి, మధ్యాహ్న భోజనం సక్రమంగా పెడుతున్నారా లేదా, రుచి మరియు నాణ్యత ఎలా ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారు. నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలు బాగా రాస్తున్నారా అని అడుగుతూ... వారికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరావు ఇన్చార్జ్ హెచ్ఎం, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అలాగే స్కూల్ భవనం స్లాబ్ అక్కడక్కడా దెబ్బతిని ఉండడాన్ని ఎమ్మెల్యే గారు గమనించి, వెంటనే పరమతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కందుకూరు మండల టిడిపి మాజీ అధ్యక్షులు నార్నే రోశయ్య, స్థానిక నాయకులు చిరంజీవిరెడ్డి ఉన్నారు.

## జాతీయ సదస్సుల్లో ఉత్తమ అవార్డులు సాధించిన విద్యార్థులకు అభినందనలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)

కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ బి శ్రీదేవి నాయకత్వంలో ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల (జీఎంసీ) కమ్యూనిటీ మెడిసిన్ విభాగానికి చెందిన విద్యార్థులు జాతీయ స్థాయి అకడమిక్ కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చారు. డాక్టర్ జి అస్వన్ మార్గదర్శకత్వంలో రెండవ సంవత్సరం పీజీ విద్యార్థి డాక్టర్ బి సాయి ప్రత్యూష, "జెనరేషన్ జెడ్ (1997–2012) మెడికల్ విద్యార్థులలో డిజిటల్ డీటాక్స్ ప్రభావాన్ని అంచనా వేసే ఒక ఇంటర్వెన్షనల్ అధ్యయనం" అనే అంశం పై గుంటూరులోని కాటూరి మెడికల్ కాలేజీలో మార్చి 13–15 తేదీలలో నిర్వహించిన జాతీయ సదస్సులో పరిశోధన పత్రం సమర్పించి, ఉత్తమ పేపర్ ప్రజెంటేషన్‌లో ద్వితీయ బహుమతి సాధించారు. డాక్టర్ కె భాస్కరి మార్గదర్శకత్వంలో మూడవ సంవత్సరం ఎంబీబీఎస్ విద్యార్థిని అలీనా పుదుచ్చేరిలోని జిప్మెర్ వైద్య కళాశాలలో నిర్వహించిన పరిశోధన పత్ర ప్రదర్శన పోటీలో పాల్గొని, ద్వితీయ బహుమతితో పాటు రూ.6,000 నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఈ విజయాలు జీఎంసీ ఒంగోలులో ఉన్న బలమైన పరిశోధనా వాతావరణం , అకాడమిక్ ప్రతిభను ప్రతిబింబిస్తున్నాయని ఒంగోలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏసుపాదం జాతీయ స్థాయి అవార్డ్ పొందిన ఇరువురు విద్యార్థులను అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె భాస్కరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అశ్విన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి దివ్య పాల్గొన్నారు.

# సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 17)**

ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న సామాజిక మరుగుదొడ్లు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న సామాజిక మరుగుదొడ్ల భవన సముదాయాన్ని కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. కలెక్టరేట్ కు వచ్చే ప్రజల కొరకు సామాజిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సామాజిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. స్వచ్ఛభారత్ కార్పొరేషన్ నుంచి రూ.21 లక్షలు, డిఎంఎఫ్ నిధి నుంచి రూ.9 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. రూ.30 లక్షల నిధులతో నిర్మిస్తున్న 20 మరుగుదొడ్లు, 20 యూరినల్స్, సింక్ లు, కొళాయి కనెక్షన్లు, నీటి వసతి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. పురుషులు, స్త్రీలకు వేర్వేరుగా మరుగుదొడ్లు, యూరినల్స్ ఏర్పాటు చేయడాన్ని పరిశీలించిన ఆయన ప్రహరీ గోడ నిర్మించాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు ఉండాలని సూచించారు. భవన సముదాయంలో ఎగ్జిస్టెడ్ ఫ్యాన్లు, వంటి తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. భవన సముదాయానికి బోర్డు, ప్రహరీ గోడ వెలుపల వైపు చిత్రాలు వేయించాలని, వారంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, డీఈ, ఎఇ, గుత్తేదారుడు, తదితరులు ఉన్నారు.

# ఇండియన్ నేషనల్ టాలెంట్ చర్చ్

### ఒలింపియాడ్ లెవెల్ 2 పరీక్షల్లో ప్రతిభ విద్యార్థులకు బహుమతులు అందించిన మంత్రి డాక్టర్ స్వామి





**(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 17)**

ఇండియన్ నేషనల్ టాలెంట్ చర్చ్ ఒలింపియాడ్ లెవెల్ 2 పరీక్షలో ప్రతిభ చూపిన విద్యార్థులకు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మంగళవారం తన నివాసంలో బహుమతులు అందజేశారు. ఇటీవల ఒంగోలులో నిర్వహించిన జాతీయ స్థాయి పరీక్షలో సింగరాయకొండ శ్రీచైతన్య టెక్ నో స్కూల్ బ్రాంచ్ కి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపారు. మునగపాటి రుత్విక్ (6వ) గ్రాండ్ ప్రైజ్ లాప్టాప్ సాధించాడు. తోట నిఖిలేష్ యాదవ్ (3వ) తరగతి మొదటి బహుమతి టాబ్ సాధించాడు. ఈ సందర్భంగా తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో విద్యార్థులకు మంత్రి తన చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మణ్, డీన్ శ్రీనివాసరావు, ప్రైమరీ ఇంచార్జి అమరవేణి, ఏవో మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదం కేసులో 19 కిలోల గంజాయి పట్టివేత

## ఒకరిని అరెస్ట్ చేసిన పోలీసులు

### మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన డిఎస్పీ బాలసుబ్రహ్మణ్యం





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 17)**

రోడ్డు ప్రమాదం కేసులో 19 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని సాయికుమార్ అనే ముద్దాయిని అరెస్టు చేసినట్లు కందుకూరు డిఎస్పీ బాల సుబ్రహ్మణ్యం తెలిపారు. కందుకూరు డిఎస్పీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. చెన్నైకి చెందిన ముద్దాయి సాయి కుమార్ చెన్నైకి చెందిన చరణ్ అను అతని వద్ద డ్రైవరు గా పనిచేస్తుంటాడు. సాయికుమార్ చరణ్ రూమ్ కి అప్పుడప్పుడు వెళ్తుంటాడు. ఈ క్రమంలో అక్కడ సతీష్, జగదీష్‌లు సాయికుమార్ కు పరిచయం అయ్యారు. వీరందరూ చరణ్ ఆధ్వర్యంలో ఒరిస్సాలో గంజాయి కొని చెన్నైకి తీసుకొని వచ్చి ఎక్కువ రేటుకు చెన్నైలో అమ్ముతూ ఉంటారు. ఈ క్రమంలో ముందుగా చరణ్ సతీష్‌ని ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకుని రమ్మని పంపాడు. సతీష్ గంజాయి తీసుకుని వస్తున్న క్రమంలో పల్నాడు జిల్లా, ఎడ్లపాడు వద్ద తన బైక్ రిపేర్ అవ్వగా ఆ విషయం సతీష్ చరణ్‌కి తెలిపారు. మార్చి 13న చరణ్ సాయికుమార్ ను, జగదేశ్‌ని వెంటబెట్టుకొని టీఎస్01ఏఆర్5688 నెంబరు గల కారులో ఎడ్లపాడు వద్ద ఉన్న సతీష్ వద్దకు వెళ్లి తన వద్ద ఉన్న గంజాయి వున్న బ్యాగులను తీసుకుని, చెన్నై కి బయలుదేరితూ కారుని సాయికుమార్ నడుపుకుంటూ వస్తున్నాడు. ఈ క్రమంలో మార్చి 14వ తేదీ మార్గ మధ్యంలో వీరేపల్లి – మోచర్ల మధ్యలో వీరేపల్లికి సమీపంలో ఉన్న కల్వర్ట్ వద్ద వీరు ప్రయాణిస్తున్న కారు కు ముందు కూలీలతో వెళుతున్న ఆటోను సాయికుమార్ తను నడుపుతున్న కారును అతి వేగంగా, నిర్లక్ష్యంగా నడిపి సదరు ఆటోను వెనుక వైపున ఢీకొనగా, ఆటో కల్వర్ట్ ప్రక్కన పడిపోయింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే చనిపోగా, ఇంకొక వ్యక్తి కావలి గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ చనిపోయాడు. ఆటోలో వున్న మిగిలిన 6 మందికి గాయాలయ్యాయి. కారులో వున్న నలుగురు ముద్దాయిలు కారులో ఉన్న గంజాయి బ్యాగులను తీసుకుని యాక్సిడెంట్ కి కొంత దూరంలో ముళ్లపొదలలో పెట్టి పారిపోయారు. సదరు ప్రమాదం గురించి వెంటనే గుడ్లూరు ఎస్ఐ కేసు నమోదు చేశారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కందుకూరు డిఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గుడ్లూరు సీఐ నరేష్ కుమార్, గుడ్లూరు ఎస్ఐ వెంకట్రావు, లింగసముద్రం ఎస్ఐ రాంబాబు వారి సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తూ, ముద్దాయిల కోసం గాలిస్తూ, వారికి వచ్చిన సమాచారం ప్రకారం ముద్దయిలలో ఒకరైన సాయికుమార్ మోచెర్ల గ్రామ శివారు ప్రాంతంలో సంచరిస్తున్నాడని సమాచారంతో వెంటనే గుడ్లూరు పోలీస్ వారు అక్కడికి వెళ్లి ముద్దాయిని అదుపులో తీసుకొని 10 పాకెట్‌లలోని 19 కేజీల గంజాయిని సీజ్ చేసారు. అనంతరం మధ్యవర్తుల సమక్షంలో గుడ్లూరు సీఐ, ఎస్ఐ వారి సిబ్బందితో నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఇంకా కొంత మంది ముద్దయిలని అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. వారికోసం పోలీస్ వారు గాలిస్తున్నారని తెలిపారు.

# తాగునీటి సమస్య ఏర్పడకుండా ప్రణాళిక రూపొందించాలి

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)**

ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడకుండా చేపడుతున్న చర్యలపై హాబిటేషన్ వారీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆర్డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, డ్వామా తదితర శాఖల అధికారులతో సమావేశమై, రానున్న వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య ఏర్పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై, జల సురక్షా కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా చేపడుతున్న చర్యల పురోగతిపై సమీక్షించి దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా గత డిసెంబర్ మాసంలో జిల్లా వ్యాప్తంగా జల సురక్ష మాసం నిర్వహించి ట్యాంకుల క్లీనింగ్, ట్యాప్స్, బోర్‌వెల్స్ మరమత్తులు, ఫిల్టర్ బెడ్స్ మార్చడం, వాటర్ టెస్టింగ్ వంటి కార్యక్రమాలు మిషన్ మోడ్‌లో చేపట్టడం జరిగిందన్నారు. అదే విధానాన్ని కొనసాగిస్తూ ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వేసవిలో ట్యాంక్స్, ఫీడర్ కెనాల్స్ పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ వంటి కార్యక్రమాలను చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామా పంచాయతీల్లో ఎంత నీరు అందుబాటులో వుంది, ఎంత నీటిని వినియోగించడం జరుగుచున్నది, ఇంకా ఎంత నీటి అవసరం వుంది తదితర విషయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి హాబిటేషన్ వారీగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో ప్రభుత్వ, ప్రవేటు ఆర్‌ఓ ప్లాంట్స్ ఎన్ని ఉన్నాయి, ప్రజలు ఎంత మోతాదులో బబుల్ వాటర్‌ను వినియోగిస్తున్నారు. తదితర వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డిపిఓ వెంకటేశ్వరరావు, డ్వామా పి డి జోసెఫ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# మణికేశ్వరంలో ఇమామ్‌లకు నూతన వస్త్రాల పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 17)**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామ మసీదు ఇమామ్‌లకు, మౌజన్‌లకు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐటిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు కరిముల్లా మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన గౌరవ వేతన బకాయిలను వెంటనే విడుదల చేసిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న ఇఫ్తార్ విందులో ఇచ్చిన హామీ మేరకు రాత్రికి రాత్రే నిధులు విడుదల చేయడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్ బడావలి, ఆదినారాయణ, రఫీ, పాంటింగ్, మస్తాన్ వలి, చాంద్ బాషా, బుజ్జి, మసీదు కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సంఘస్థాయి హెల్త్ సబ్ కమిటీలకు శిక్షణ



**(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, మార్చి 17)**

మానవ అభివృద్ధి విభాగంలో అభివృద్ధి చెందాలి అంటే ముఖ్యంగా మంచి పౌష్టికాహారం తీసుకోవాలని అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలని డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. స్థానిక ఇంకొల్లు వెలుగు కార్యాలయం నందు ఏపీఎం అనూరాధ అధ్యక్షతన ఎంపీడీవో సత్యనారాయణ, సిడిపిఓ సులోచన పర్యవేక్షణలో ఆహారము, పోషణ, ఆరోగ్యము, నీరు, పరిశుభ్రత కార్యక్రమాల పై గ్రామ సంఘస్థాయి హెల్త్ సబ్ కమిటీలకి శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఇ సందర్భంగా సిడిపిఓ సులోచన మాట్లాడుతూ చిరుధాన్యాలు అంటే జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు సామలు, తినటం వల్ల ఆరోగ్యానికి పిల్లలు ఎదుగుదలకు రక్తహీనత నివారణకు గర్భిణీ బాలింతలకు కావలసిన సూక్ష్మ పోషకాలాన్ని చిరుధాన్యాల్లో అధికంగా ఉంటాయని అన్నారు. అలాగే రాగుల్లో కా ల్షియం ఎక్కువగా ఉంటుంది అందుకే దీన్ని పాలకు ప్రత్యామ్నాయంగా మరియు పేదవారికి లభించే పాల ఉత్పత్తిగా భావిస్తారని తెలియజేయడం జరిగింది. అలాగే అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు బాలింతలకు ఇచ్చే అదనపు ఆహారాన్ని వారే తినాలని తెలియజేసారు. ఏపీఎం అనూరాధ మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక గ్రామ సంఘాన్ని మోడల్ వివో గా తయారు చేసుకోవాలని మోడల్ వివోగా ఉండాలి అంటే ఈ క్రింది లక్షణాలు కలిగి ఉండాలని తెలిపారు. గ్రామ సంఘం క్రమం తప్పకుండా సమావేశాలు జరుగుతూ ఉండాలి. గ్రామ సంఘం చురుకుగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొనల్లన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ సంఘాల హల్సప్ కమిటీ మెంబర్స్, గ్రామ సంఘ అసిస్టెంట్లు, సీసీలు, అకౌంటెంట్ పాల్గొన్నారు.

# ఒంగోలులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

## ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే దామచర్ల, ఎంపీ మాగుంట ఒంగోలు నగరంలో సుడిగాలి పర్యటన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)**

ఒంగోలులో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు మంగళవారం చేపట్టారు. ఈ కార్యక్రమాలలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఏఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా ఒంగోలు నగరంలోని ఎనిమిదవ డివిజన్ తూర్పు క్రిస్టియన్ పాలెంలో రూ.13 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ ప్రారంభోత్సవం నిర్వహించారు. ఏడవ డివిజన్ కమ్మపాలెంలో కొత్తపట్నం బస్టాండ్ నుండి కమ్మపాలెం వై జంక్షన్ వరకు రూ.4.41 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం కమ్మ పాలెం వైస్ జంక్షన్ నుండి కరువాది డొంక మెయిన్ రోడ్డు రూ.75 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం కరువది డొంక మెయిన్ రోడ్డు నుండి పోతురాజు కాల్వ వరకు రూ.75 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఆ తర్వాత కరవది డొంక మెయిన్ రోడ్డు నుండి కమ్మపాలెం ఎక్స్టెన్షన్ వరకు రూ.43 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత తమ పాలెం హిందూ స్మశాన వాటికలో రూ.52 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కమ్మపాలెం హిందూ స్మశాన వాటికలో రూ.31.85 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ల ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు.



అనంతరం కమ్మపాలెం హిందూ స్మశాన వాటికలో రూ.10 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్లు, సీసీ డ్రైవింగ్ లకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఏడో డివిజన్ పరిధిలోని దశ రాజు పల్లె రోడ్డు నుండి కరవది డొంక వరకు రూ.40 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లకు, సీసీ డ్రైన్ లకు శంకుస్థాపన చేశారు. అనంతరం 48వ డివిజన్లోని దిబ్బల రోడ్డులో రూ.25 లక్షలతో నిర్మించిన డీజే పార్కును ప్రారంభించారు. ఆ తర్వాత 48వ డివిజన్ నందు పార్టీ కార్యాలయం నందు సాగర్ లాడ్జి నుండి సీఎంఆర్ షాపింగ్ మాల్ మీదుగా పోతురాజు కాలు వరకు రూ.1.90 కోట్లతో నిర్మించనున్న సిసి డ్రైన్కు శంకుస్థాపన చేశారు. అనంతరం 50 డివిజన్లోని వుడ్ కాంప్లెక్స్ నందు రూ.1.31 కోట్లతో సిసి డ్రైన్ ను ప్రారంభించారు. అనంతరం 32 డివిజన్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద రూ.4.50 కోట్లతో నిర్మించనున్న స్మార్ట్ స్ట్రీట్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం 26వ డివిజన్లోని కోర్టు సెంటర్ వద్ద రూ.25 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించారు. అలాగే సాయంత్రం ఏడు గంటలకు బండ్ల మిట్ట సెంటర్లో రూ.7.50 లక్షలతో నిర్మించిన నంది విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్, తాతా ప్రసాదు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు, బొడ్డపాటి వెంకట్, పాలపర్తి లక్ష్మీనారాయణ, గోగినేని రామారావు, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.







# కౌన్సిల్ సభ్యుల సేవలు అభినందనీయం ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు






**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 17)**

పురపాలక సంఘ పాలకవర్గ పదవీకాలం ముగింపు సందర్భంగా నిర్వహించిన ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిలర్ల సేవలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు సేవ చేయడం ఒక గొప్ప వరమని పేర్కొన్నారు. పదవీకాలం ముగిసిన తర్వాత కూడా ప్రజలకు సేవ చేస్తూ మళ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చిన జీవి ఆంజనేయులు, ముఖ్యంగా మహిళా కౌన్సిలర్ల సేవలను ప్రత్యేకంగా అభినందించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మహిళలకు తన పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వినుకొండ పురపాలక సంఘ అభివృద్ధి వేగవంతమైందని ఆయన అన్నారు. వినుకొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడం ప్రధాన లక్ష్యమని వెల్లడించారు. పట్టణంలో తాగునీటి ఎద్దడి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజల పక్షాన నిలబడి పని చేసిన వారిని ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకుంటారని, మళ్లీ కౌన్సిలర్లుగా గెలిచి పురపాలక సంఘంలో అడుగు పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లుగా పనిచేసి ప్రజలకు సేవలు అందించిన వారందరిని చీఫ్ విప్ జీవి ఆంజనేయులు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మున్సిపల్ చైర్మన్ షేక్ దస్తగిరి, కౌన్సిలర్లు, పురపాలక సంఘ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తీర ప్రాంతంలోని రిసార్ట్స్‌లకు ర్యాంకింగ్

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్




**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 17)**

స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్‌లో భాగంగా తీర ప్రాంతంలోని రిసార్ట్స్ లకు ర్యాంకింగ్ ఇస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ అమలు తీరుపై తీర ప్రాంత మండలల్లోని వివిధ శాఖల అధికారులు, రిసార్ట్స్ యజమానులతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతాలన్ని పర్యాటక రంగంగా అభివృద్ధిలోకి వస్తున్నాయని కలెక్టర్ చెప్పారు. ఈ నేపథ్యంలో స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ (పర్యావరణానికి హాని లేకుండా చేసే పారిశుద్ధ్య వ్యవస్థ) అమల్లోకి వస్తుందన్నారు. ఈ వ్యవస్థ అమలు తీరుపై గత నెలలో ఆయా శాఖల అధికారులు, రిసార్ట్స్ యజమానులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. ఈ ప్రక్రియ అమలు చేయడానికి అధికారులు, రిసార్ట్స్ యజమానులు సంసిద్ధం కావాలని మార్గనిర్దేశం చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రస్తుతం బాపట్ల జిల్లా పదో స్థానానికి చేరిందన్నారు. మరికొన్నింటిలో ఐదో స్థానంలో బాపట్ల జిల్లా నిలిచిందన్నారు. ఈ క్రమంలో సూర్యలంక, వాడరేవు, పాండురంగాపురం, రామాపురం బీచ్ ప్రాంతాలన్నీ పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందాలన్నారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతంలోని 57 రిసార్ట్స్ లు పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలి, ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా నిర్మూలించాలన్నారు. పర్యాటక ప్రాంతాలలో తాగునీటి సమస్య ఉండరాదని కలెక్టర్ చెప్పారు. ఆ ప్రాంతాలలో తాగునీటి సరఫరా సజావుగా సాగాలని, బహిరంగ మల, మూత్ర విసర్జన పూర్తిగా అరికట్టాలన్నారు. హోటల్స్, రిసార్ట్స్ లు ఈ నూతన విధానాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు. వినియోగించిన మరుగునీరు పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా పద్ధతి ప్రకారం దిగువకు పంపాలన్నారు. పర్యాటక ప్రాంతం అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛత గ్రీన్ లీఫ్ రేటింగ్ లో భాగంగా హోటల్స్, రిసార్ట్స్ లకు ర్యాంకింగులు ఇస్తామన్నారు. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని, పర్యాటకుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. పర్యాటక ప్రాంతాలు అభివృద్ధిలోకి వస్తాయని తద్వారా జిల్లాలో ఆర్థిక వనరులు, ఉపాధి రంగాలు అభివృద్ధి చెందుతాయని వివరించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, డి ఎల్ డి వో లు, అనుబంధ శాఖల అధికారులు, రిసార్ట్స్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ స్ట్రీట్ శంకుస్థాపన కార్యక్రమం


**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)**

ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో స్మార్ట్ స్ట్రీట్ శంకుస్థాపన కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు, సీఎంఎం సంతోష్ కుమార్, సీవోలు, ఆర్‌పీలు, స్ట్రీట్ వెండర్స్ పాల్గొన్నారు. స్మార్ట్ స్ట్రీట్ ప్రాజెక్ట్‌లో భాగంగా 25 కంటైనర్లలో 100 షాపులను ఏర్పాటు చేయనున్నారు. ఈ షాపులను ముఖ్యంగా స్ట్రీట్ వెండర్స్, ఎస్‌హెచ్‌జీ మహిళలకు కేటాయించడం ద్వారా వారి జీవనోపాధి మెరుగుపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ప్రత్యేక చొరవతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను మెప్మా, మునిసిపల్ శాఖ సంయుక్తంగా నిర్వహించనున్నాయి.





# మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమం




**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 17)**

మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు ఏలూరు, తలమల్ల, ఉప్పలపాడు రైతు సేవ కేంద్రాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజుగా చేసేందుకు ఈ ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలియజేశారు. దీనిలో భాగంగా నీటి భద్రత ను పాటించాలని మరియు ఆహారపు అలవాట్లు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకోవాలి. పంటలు మార్పిడి పాటించాలని చిరు దాన్యాలు అయిన రాగులు జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి వాడికి మళ్ళీ డిమాండ్ వచ్చిందని చిరుధాన్యాలు సాగు మరింత పెంచాలని తెలియజేశారు. ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులకు తట్టుకునే పరిష్కారం మార్గంగా ప్రకృతి వ్యవసాయం పెద్ద ఎత్తున అవలంబించాలి అగ్రిటెక్ సాగుకు టెక్నాలజీ తోడైతే ఇక మన రైతులకు బాగుంటదని తెలియజేశారు. అదే విధంగా మండలంలో పిఏసిఎస్ లిమిటెడ్ మాదాలవారిపాలెం, శ్రీ రామలింగేశ్వర పిఏసిఎస్ లిమిటెడ్, ఉప్పలపాడు వారి ద్వారా కందులను ప్రభుత్వ మద్దతు ధర అయిన రూ.8,000లకు రైతులు అమ్ముకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని రైతు సేవ కేంద్రాల వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నవోదయ ఫలితాల్లో మార్కాపురం శ్రీ విద్య కోచింగ్ సెంటర్‌కు ఘన విజయం



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 17)**

మార్కాపురం పట్టణానికి చెందిన శ్రీ విద్య కోచింగ్ సెంటర్ మరోసారి తమ ప్రతిభను చాటుకుంది. మంగళవారం విడుదలైన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఈ కోచింగ్ సెంటర్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి నవోదయలో సీట్లు సాధించడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా సింగపోగు విమల్ (హాల్ టికెట్ నం: 1050893), నాయుడు వెంకట సంజయ్ (హాల్ టికెట్ నం: 1052177)లు అద్భుతమైన ప్రతిభతో ఎంపిక కావడం ద్వారా తమ కుటుంబాలకు, గురువులకు గౌరవం తీసుకువచ్చారు. కఠినమైన పోటీని ఎదుర్కొని సాధించిన ఈ విజయం విద్యార్థుల కృషికి నిదర్శనంగా నిలిచింది. విద్యార్థుల విజయంపై కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శ్రీధర్ ఆనందం వ్యక్తం చేస్తూ, "క్రమశిక్షణతో కూడిన శిక్షణ, సరైన మార్గదర్శకత్వం ఉంటే విద్యార్థులు ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించగలరు" అని పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందం శ్రీను, ఆంజనేయులు, శంకరీ బాయి, లక్ష్మి ప్రసన్నలను కూడా ఈ సందర్భంగా అభినందించారు. వారి సమగ్ర మార్గదర్శకత్వం, క్రమబద్ధమైన శిక్షణ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. స్థానికంగా ఈ విజయం చర్చనీయాంశమవుతూ, మార్కాపురం ప్రాంతంలో విద్యాపట్ల ఆసక్తి పెరుగుతున్నదనడానికి ఇది నిదర్శనంగా భావిస్తున్నారు. శ్రీ విద్య కోచింగ్ సెంటర్ భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని స్థానికులు ఆకాంక్షిస్తున్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై ఆటో డ్రైవర్లకు, ప్యాసింజర్లకు కౌన్సెలింగ్



**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 17)**

త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి నేషనల్ హైవే 544 డి రహదారిపై ప్రయాణించే ఆటో డ్రైవర్లకు, ప్యాసింజర్లకు మంగళవారం ఎస్ఐ శివరామయ్య కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించుకొని సరైన డాక్యుమెంట్స్, లైసెన్సులు లేకుండా డ్రైవింగ్ చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించడం లేదా ఆక్సిడెంట్స్‌కి కారణం కావడం జరిగితే అటువంటి డ్రైవర్ల పైన ఆటోల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కనుక ప్రతి ఒక్క ఆటో డ్రైవర్, ఇతర వాహనదారులు తప్పకుండా రోడ్ సేఫ్టీ నియమ నిబంధనలు, ఇతర ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని వాహనదారులకు తెలియజేశారు.

# ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 17)

ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. వేటపాలెం మండలం చేనేతపురి గ్రామాన్ని కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. పక్కాగృహాలను త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వమే నిధులు ఇస్తున్నప్పటికీ లబ్ధిదారులు నిర్మాణాలలో జాప్యం పై ఆరా తీశారు. ఉగాది నాటికి రెండున్నర లక్ష గృహప్రవేశాలు జరపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు లబ్ధిదారులను గుర్తించాలన్నారు. జిల్లాలో 6,481 పక్కా గృహాలు నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాలు చేయాలని ప్రభుత్వం సూచించిందన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాలు పురోగతి లేకపోవడంపై ఆయన క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. లబ్ధిదారులతోనూ ఆయన మాట్లాడారు. నిర్మాణాలలో జరుగుతున్న జాప్యంపై లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేటపాలెం మండలం చేనేతపురి గ్రామంలో 254 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.





ఇప్పటివరకు 181 గృహాల నిర్మాణం మాత్రమే పూర్తికాగా, మిగిలినవి వివిధ దశల్లో నిర్మాణాలు నిలిచిపోవడంపై పరిశీలించారు. చేనేతపురి గ్రామంలో అర్ధాంతరంగా నిలిచిన గృహ నిర్మాణాల లబ్ధిదారులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. దేశాయిపేటకు చెందిన పి.లక్ష్మీరమాదేవి కి గత కొంతకాలం క్రితం పక్కా గృహాన్ని ప్రభుత్వం మంజూరు చేయగా స్లాబ్ దశ వరకు ఆమె నిర్మించిన గృహాన్ని పరిశీలించారు. ఇప్పటివరకు రూ.1.10 లక్షల నగదు ఇచ్చినప్పటికీ పూర్తి చేయకపోవడంపై ఆరా తీశారు. కుటుంబంలో ఇద్దరు అనారోగ్యంతో బాధపడుతున్నారని, అందుకే నిర్మించలేకపోయామని ఆమె కలెక్టర్ కు వివరించారు. ఆర్థిక సమస్యలు మొదలవడంతో పనులు నిలిచిపోయాయని, ఇప్పుడిప్పుడే సమస్యలు తీరుతున్నాయన్నారు. రూ.1.50 లక్షలు ఉంటే గృహం పూర్తవుతుందని, త్వరలో నిర్మించుకుంటామని ఆమె వివరించారు. సమీపంలో నివాసం ఉంటున్న లబ్ధిదారులు మాకు తాగునీరు రావడంలేదని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. తాగునీటి సౌకర్యం కల్పిస్తే మరి కొంతమంది ఇక్కడ నివాసం ఉంటారని ఆయన దృష్టికి తెచ్చారు. స్పందించిన కలెక్టర్ తక్షణమే ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను పిలిపించి మాట్లాడారు. పైప్ లైన్లు దెబ్బతినడం ద్వారానే నీళ్లు రావడంలేదని సంబంధిత ఏఇ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. తక్షణమే పైపులైన్లు మరమ్మతులు చేసి నీరు సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట ఆర్డిఓ టి చంద్రశేఖర్, గృహ నిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, డిఈ, ఏ ఈ లు, తహసిల్దార్, తదితరులు ఉన్నారు.



# నిషేధిత భూముల జాబితా (22ఏ) నుంచి పట్టా భూములను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలి

### చీఫ్ సెక్రటరీ జి సాయిప్రసాద్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, మార్చి 17)

నిషేధిత భూముల జాబితా (22ఏ) నుంచి పట్టా భూములను తొలగించే ప్రక్రియను వేగవంతం చేయాలని చీఫ్ సెక్రటరీ జి. సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లకు ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా నిషేధిత జాబితాలో ఉన్న పట్టా భూములను గుర్తించి ప్రత్యేక జాబితాలు సిద్ధం చేయాలని సూచించారు. 22ఏ తొలగింపు అంశంపై త్వరలో సీసీఎల్ఏ నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ అవుతాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన, డీఆర్వో గంగధర్ గౌడ్ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు.

# ఉచిత న్యాయ సహాయం పై అవగాహన ఉండాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)

పిల్లలకు న్యాయ సేవలు అనే అంశం మీద జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారు రూపొందించిన పథకాల్లో భాగంగా సంబంధిత జిల్లా అధికారులతో మంగళవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయంలో అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి షేక్ ఇబ్రహీం షరీఫ్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం అనేది బలహీన వర్గాలకు , స్త్రీలకు సంవత్సరం ఆదాయం మూడు లక్షల రూపాయలు లోపు ఉన్నవారికి వీరితో పాటు బాల బాలికలకు కూడా ఉచిత న్యాయ సహాయం అందజేయడం జరుగుతుందని ఈ విషయం మీద అధికారులు అవగాహన కల్పించుకొని సంబంధిత వర్గాలను లకు కూడా అవగాహన కలిగించాలన్నారు. ముఖ్యంగా న్యాయ సేవ అధికార సంస్థలు బాల్య వివాహాలు నిర్మూలన బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని, అదే విధంగా చదువు మధ్యలో మానేసిన పిల్లలను గుర్తించి వారు పాఠశాలకు తిరిగి వెళ్లే లాగా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికశాఖ అధికారులు ఎలిజబెత్, విభిన్న ప్రతిభావంతుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ దినేష్, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)

రంజాన్ నేపథ్యంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ ఇందులో ముస్లింలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గుంటూరు రోడ్డులోని పీఏజీ కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ పి రాజాబాబు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ ముప్పవరపు సుచిత్ర, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పార్థసారథి, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ముస్లింలకు ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇఫ్తార్ విందులో ముస్లింలతో కలిసి కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులు భోజనం చేశారు.
















# ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు వినతి

### యర్రగొండపాలెం బాధితుల ఆవేదన

### న్యాయం చెయ్యాలంటూ ఎస్సీ కమిషన్ చైర్మన్ ని కలిసిన దళిత నాయకులు మెడబలిమి అచ్చుతారావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 17)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శ్యామ్యూల్ జవహర్‌ని, కమిషన్ సభ్యులు డాక్టర్ పాకనాటి గౌతమ్ రాజ్, శ్రీపతి (సూళ్లూరుపేట) లను విజయవాడలోని వారి కార్యాలయంలో బాధితులు మర్యాదపూర్వకలగా కలిశారు. ఈ సందర్భంగా దళిత నాయకుడు మెడబలిమి అచ్చుతారావు చైర్మన్‌ను శాలువాతో సత్కరించి, పూలగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం యర్రగొండపాలెం నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాలకు ఎదురవుతున్న భూ సమస్యలపై చైర్మన్‌కు సుదీర్ఘంగా వివరించారు. 2018లో అప్పటి ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజ్ సూచన మేరకు, పేద ప్రజల ఇళ్ల స్థలాల కోసం (చంద్రన్న మోడల్ కాలనీ, ప్రస్తుత జగనన్న కాలనీ) సుమారు 25 లక్షల రూపాయల వ్యయంతో కొండ బోడు భూమిని చదును చేశామని, అయితే ఇంతవరకు దానికి సంబంధించిన బిల్లులు చెల్లించలేదని బాధితులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. యర్రగొండపాలెంలోని సర్వే నంబర్లు 96, 105, 106, 26 లో ఉన్న తమ సొంత భూమిని కొంతమంది అగ్రవర్ణాల వారు అక్రమంగా ఆక్రమించుకున్నారని, తమను కనీసం భూమిలోకి కూడా వెళ్లనీయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు పూర్తి వివరాలతో కూడిన అర్జీని ఎస్సీ కమిషన్ చైర్మన్‌కు అందజేశారు. సామాన్యులకు జరుగుతున్న ఈ అన్యాయంపై స్పందించి, విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చైర్మన్, సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com